శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) నిర్వహణ

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 2, ప్రభాతవార్త ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జిఓవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మైపాడు బీచ్‌లో ముగ్గురు యువకులు గల్లంతు

ఇందుకూరుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలంలోని మైపాడు బీచ్‌లో ఆదివారం ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. సెలవు దినం కావడంతో సరదాగా గడిపేందుకు బీచ్‌కు చేరుకుని మధ్యాహ్నం 1.30గంటలకు సముద్రంలో సేద తీరుతుండగా అలల దాటికి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. మెరైన్ పోలీసులు గాలించి ముగ్గురు యువకుల మృతదేహాలను వెలికి తీశారు. నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డి పేటకు చెందిన పఠాన్ మహమ్మద్ తాజీమ్(17), నెల్లూరు నగరం కోటమిట్టకు చెందిన ఇద్దరు యువకులు పఠాన్ హుమాయున్(17), సమీద్(17) ముగ్గురు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం నారాయణ కళాశాలలో చదువుతున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బిడ్డల మృతదేహాలను చూసుకొని తల్లడిల్లిపోయారు. సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై నాగార్జునరెడ్డి ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మైపాడు బీచ్ దుర్ఘటనపై ఎంపీ వేమిరెడ్డి దిగ్భ్రాంతి

ఇందుకూరుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్ద నెల్లూరు నగరానికి చెందిన ముగ్గురు యువకులు మృత్యువాత పడ్డ సంఘటన తనను కలిచి వేసిందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. విహార యాత్ర కాస్త విషాద యాత్రగా మారడంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృత్యుల కుటుంబాలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఇలా అకాల మృతి కలివేసిందని, ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లల జీవితం ఇలా ముగియడం విచారకరమన్నారు. మైపాడు బీచ్ వద్ద ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. బీచ్‌లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. పర్యాటకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి సెలవు దినాలలో బీచ్‌లో గజ ఈతగాళ్లు పర్యవేక్షించేలా పర్యాటకశాఖ అధికారులు తగిన ప్రత్యేక చొరువ తీసుకోవాలని సూచించారు.

మైపాడు బీచ్ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

ఇందుకూరుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్ద నెల్లూరు నగరానికి చెందిన ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు మరణించిన విషాదకర సంఘటనపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మైపాడు బీచ్‌లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు.

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగాలి

- పరిశ్రమల అధికారులతో సమావేశం అయిన ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త -వైద్యం జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కావాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎంఎస్ఎంఈ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంఎస్ఎంఈ పథకం కింద పరిశ్రమల ఏర్పాటు, ఇతర వసతులపై చర్చించారు. ఎక్కడ ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయొచ్చున్న అంశంపై సమాలోచనలు చేశారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతిపై సీఎం చంద్రబాబు పట్టుదలగా ఉన్నారని, ఆయన ఆదేశాలతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని పేర్కొన్నారు. భేటీలో జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కావలి ఎమ్మెల్యేని కలిసిన సర్వేపల్లి ఎమ్మెల్యే

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త: కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ని కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం మాజీమంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

నీళ్లల్లో దివ్యాంగుల కాలనీ, పట్టించుకోని అధికారులు

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు దివ్యాంగుల కాలనీలో మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచి దివ్యాంగులు ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వర్షం కురిసి దాదాపు ఐదురోజు అయినా ఎటు వెళ్లలేని పరిస్థితి ఉన్న అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఈ కాలనీని సందర్శించిన పాపాన పోలేదని దివ్యాంగులు వాపోయారు. ఎటు చూసినా నీళ్ళు ఉండటంతో దానికి తోడు విష సర్పాలు కూడా తిరుగుతూ ఉండటంతో కళ్ళు, కాళ్లు లేని దివ్యాంగులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకుని నివసిస్తున్నారు. దివ్యాంగులు ఎవరికి చెప్పుకోవాలో ఎటు వెళ్ళాలో అర్థం కాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లోకి నీరు చేరి ఇంటిలోని వస్తువులన్నీ తడిచిపోయి దిక్కుతోచని పరిస్థితిలో దివ్యాంగులు ఉన్నారు.వర్షపు నీరు వెళ్లేందుకు పైపు వేయడం జరిగిందని పైపు ప్రక్కన మట్టి వేయడంతో నీరు బయటకు వెళ్లడం లేదని మట్టిని తొలగించడానికి దివ్యాంగులు వెళితే అక్కడ ఉన్నవారు ఒప్పుకోవడం లేదని తెలియజేశారు.కాలనీలోని నీళ్లు అన్ని బయటకు వెళ్లిపోయిన తర్వాత మున్సిపాలిటీ వారు అడ్డుకట్ట వేయకుండా నీళ్లు కాలనీలో నుండి వెళ్ళకముందే అడ్డుకట్టం వేయడం జరిగిందని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు కురిసి ఐదు రోజులైనా నీళ్లలోనే ఉండవలసి వస్తుందని మా బతుకులు ఇంతేనా మారవా అని అంటున్నారు. కళ్ళు, కాళ్లు లేని దివ్యాంగులు ఉండే ఈ కాలనీ ని అధికారులు, ప్రజా ప్రతి ఇప్పటికైనా సందర్శించి సహాయం చేయాలని దీనంగా ప్రాధేయ పడుతున్నారు.



సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, నవంబరు 2, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 30126.62 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.679టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 12650, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.419 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ఘనంగా మేకపాటి గౌతంరెడ్డి జయంతి వేడుకలు



ఆత్మకూరు, నవంబరు 2, ప్రభాతవార్త : దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జయంతి వేడుకలను నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఆదివారం మేకపాటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌతంరెడ్డి చిత్రపటానికి తల్లిదండ్రులు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి-మణిమంజరిలు ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, సోదరులు ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, పృథ్వీరెడ్డి, మేకపాటి అభినవ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుమారుడు మేకపాటి గౌతంరెడ్డి ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని ప్రతి ఒక్కరి ప్రేమాభిమానులకు పాత్రుడై అందరి మదిలో జ్ఞాపకంగా నిలిచిపోయారన్నారు. గౌతంరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరుపురాని నేతగా నిలిచిపోయారన్నారు. రాజకీయాల్లో హుందాగా నిలిచారని, రానున్న రోజుల్లో గౌతంరెడ్డి ఆశయసా ధనం కోసం అహర్నిశలు కృషిచేస్తామని, ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

మేకపాటి గౌతంరెడ్డికి నివాళులర్పించిన ప్రముఖులు

దివంగత మంత్రి గౌతంరెడ్డి జయంతి సందర్భంగా నెల్లూరులోని మేకాపటి నివాసంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరై గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళి, వైసిపి రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సూళ్ళూరుపేట నియోజకవర్గ సమన్వయ కర్త కిలివేటి సంజీవయ్య, పార్లమెంటరీ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి,రాష్ట్రకార్యదర్శిఆత్మకూరు నియోజకవర్గపరిశీలకులుపేర్నాటికోటేశ్వరరెడ్డి, పాశెం సుధీర్ కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు,మేకపాటిఅభిమానులుపాల్గొనిగౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త -వైద్యం పవిత్ర కార్తీక మాసం నేపథ్యంలో శివ పార్వతుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ సహకారంతో నిర్వహిస్తున్న కార్తీక మాస మహా రుద్రాభిషేకంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని మహారుద్రాభిషేకం తిలకించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సహకారంతో ఉచ్చి భువనేశ్వరీ ప్రసాద్ గత 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్తీక మాసంలో శివుడికి చేసే అభిషేకాలు మనకు ఎప్పుడు ప్రశాంతతను ఇస్తాయని, మన హిందూ సంప్రదాయంలో కార్తీక మాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. శివుడికి, మహావిష్ణువుకు అత్యంత ఇష్టమైన మాసం కార్తీక మాసమని చెప్పారు. మహా రుద్రాభిషేకం సందర్భంగా మహా శివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకర్షించారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్‌ను అభినందించారు. అలాగే ఈనెల 6,7,8వ తేదీల్లో మా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్తీక మాస లక్ష్య దీపోత్సవంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోడూరు కమలాకర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వన భోజన మహోత్సవానికిఎమ్మెల్యేకి ఆహ్వానం

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త : ఆర్య వైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో 9వ తేదీన కావలి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో జరిగే కార్తీక వన భోజన మహోత్సవానికి విచ్చేయవలసినదిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ని కావలి పట్టణ ఆర్యవైశ్య నేతలు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు చెవల రామకృష్ణ, కోట రమేష్ తదితర ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

కాశీబుగ్గ మృతులకు శ్రద్ధాంజలి ఘటించిన నెల్లూరు జిల్లా వైకాపా నాయకులు

నెల్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ నందు వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా కాశీబుగ్గ తొక్కిసలాటలో మరణించిన భక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.. కాకాణి గోవర్ధన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి , నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మొయిళ్ల గౌరి , అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ

కూటమిపాలనలో ప్రజలతోపాటు భక్తులకు కూడా భద్రత కరువైంది. కూటమి పరిపాలనలో భక్తులు ప్రమాద బారిన పడి మరణిస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటినుండి అసూబాలు అరిష్టాలు తప్ప ప్రజలు ఎక్కడ సంతోషంగా లేరు. చంద్రబాబు పాలనలో ఏకాదశి నాడు ప్రారంభమైన ప్రజల ప్రాణాలు కోల్పోవడం సింహాచలంలో 7 మంది, నిన్న కాశీబుగ్గలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రమైన లడ్డు ప్రసాదం మీద ఆరోపణలు చేసినప్పటి నుండి చంద్రబాబు పాపాలు శాపాలుగా దుర్ఘటనలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు సన్నగిల్లి ప్రజాబద్ధత కరువైంది. చంద్రబాబు పోలీస్ వ్యవస్థను తన భద్రత కోసం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టుల కోసం ఉపయోగిస్తున్నాడు. భక్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా సరైన భద్రత కల్పించి, భక్తుల మనోభావాలను కాపాడాలని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ను కోరుతున్నాం. కాశీబుగ్గన తోపులాటలో ప్రాణాలు కోల్పోయిన 9 మంది భక్తుల ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాం.

పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.

కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరగి. 9 మంది భక్తులు మృతిచెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఇలాంటి ఘటనలను కూడా చంద్రబాబు నాయుడు తన రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం నీచాతి నీచమన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే.. తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం.. దుర్మార్గమన్నారు. తిరుమల లడ్డు ప్రసాదం ఎంతో పవిత్రమైనదని.. ఆ ప్రసాదం విషయంలో మాట్లాడకూడని మాటలు మాట్లాడి చంద్రబాబు నాయుడు హిందువుల మనోభావాలను దెబ్బతీశేలా అబద్ధపు ప్రచారం చేశారని అన్నారు. ఈ రోజు వాటి దుష్పరిణామాలే జరుగుతున్న ఘటనలకు నిదర్శనమన్నారు. దేవాలయాల్లో వరుస పెట్టి అనేక ఘటనలు జరిగి భక్తులు చనిపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ పరిణామాలు ఆగాలంటే చంద్రబాబు నాయుడు.. దుర్మార్గపు సంస్కృతిని విడనాడి.. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా.. మంచి మనసుతో పాలన సాగించాలని వైఎస్ఆర్‌సిపి తరఫున కోరుతున్నామన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని..ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున.. క్యాండిల్ ప్రదర్శన నిర్వహించి.. మృతి చెందిన వారి ఆత్మకు నివాళులర్పించడం జరిగిందని అన్నారు. ఇప్పటికి చంద్రబాబు తన మనసు మార్చుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా వైఎస్ఆర్‌సిపి నేతలను అక్రమ అరెస్టులతో వేధిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్ష మేరకు.. ఒక బలమైన ప్రతిపక్షంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు దుర్మార్గాలు నశించేలా.. త్వరలోనే ఈ రాష్ట్రంలో ప్రజలు కూటమి పాలనకు.. చమరగీతం పాడే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

ఆనం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

రాష్ట్రంలో ప్రజలకే కాదు భక్తులకు భద్రత కరువైంది. చంద్రబాబు పరిపాలన అంటే అన్ని వర్గాలు భయాందోళనలో బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేకుండా పోయింది. ప్రజల ప్రాణాలను బలి తీసుకోవడమే చంద్రబాబు పాలనలో కనిపిస్తుంది. పాలన గాలికి వదిలేసి లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ చేయకుండా వదిలేయడం వల్ల ప్రజల భద్రత, మరి ముఖ్యంగా దేవాలయాలకు వెళ్లే భక్తుల భద్రత ప్రశాంతంగా మారిపోయింది. చంద్రబాబు తన రాజకీయ విమర్శల కోసం దేవుళ్ల పేరుతో రాక్షస రాజకీయం ప్రదర్శించడం వల్ల రాష్ట్రంలో అనేక విషాదాలు, ఘోరాలు చూడాల్సి వస్తుంది. పోలీసులను రాజకీయ కక్షల కాకుండా శాంతి భద్రతల పర్యవేక్షణకు సక్రమంగా వినియోగించాలి. వేడుకలు పండుగల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు, భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాదాల అంచున కనిగిరి రిజర్వాయర్ : కనీసం జంగిల్ క్లీరెన్స్ అన్నా చేయించండి



ఒచ్చి నవంబర్ 2 ప్రభాతవార్త పెన్నాడెల్టాలో వేల ఏకరాలకు సాగునీరు అందించే వర ప్రసాదిని కనిగిరి రిజర్వాయర్ ప్రస్తుతం ఈ రిజర్వాయర్ ప్రమాదాల అంచున కొట్టుమిట్టాడుతోంది. రిజర్వాయర్ కట్టలమీద పెద్ద పెద్ద చెట్లు మొలిచి వేర్లన్ని కట్టలోకు వెళ్ళి పోయాయి. జంగిల్ క్లీరిన్స్ చేసి సంవత్సరాలు గడుస్తోంది. ఏమాత్రం కట్ట దిబ్బ తింటే వేల ఏకరాలలో పంట ప్రశ్నార్థక మౌతోంది. కొంతమంది నాయకులు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అంటున్నారు. కాని రిజర్వాయర్ అభివృద్ధికి చిన్న పని కూడా జరగడంలేదని . కనీసం ముంబాయి కలుజులు ఆపరేట్ చేసి సంవత్సరాలు అవుతోంది. మరికొద్ది రోజులలో మరో తుఫాన్ అని ప్రచార మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం అవుతోంది. పాలకులు స్పందించి రిజర్వాయర్‌కి ఉన్న అన్ని గేట్లు ఒక్కసారి ఆపరేట్ చేయాల్సిన అవసరం వుంది. అలాగే యుద్ధ ప్రాతిపాదికన రిజర్వాయర్ కట్టపైన ఉన్న చెట్లు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిజర్వాయర్ వద్ద లస్కర్‌లు ఉండేదానికి కూడా వీలు లేకుండా వాళ్ళ క్యారటర్స్ అని శిదిలమైపోయాయి.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

కోవూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : వాహనాలు నడిపేవారు తప్పక ట్రాఫిక్ నియమాలు పాటించడమే కాకుండా ప్రాణరక్షణకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. అదేవిధంగా వాహనం నడిపే వారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా రహదారిలో ప్రయాణించే సమయంలో రాంగ్ రూట్‌లో వెళ్లడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనంలో గానీ, కారులో గానీ ప్రయాణించే సమయంలో సెల్ ఫోన్‌తో మాట్లాడడం వలన అనేక నష్టాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా పోలీస్ శాఖ అందించే సలహాలు సూచనలు పాటించి గమ్యాలకు క్షేమంగా చేరాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు సన్నాహాలు

వలేటివారిపాలెం నవంబరు 2, ప్రభాతవార్త : మండలంలో పలు గ్రామపంచాయతీల విభజనకు సన్నాహాలు చేస్తున్నారు .2026 జనవరిలో గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహణకు రాష్ట్రఎన్నికల కమీషన్ కసరత్తు చేస్తుంది. ఈ నేపద్యంలో నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. ఇందుకు సంబందించిన విధివిదా నాలు నిర్దేశించింది.అర్హతగల గ్రామాలను సంబందిత పంచాయతీల నుంచి విభజనకు మండలపరిషత్‌కు ఆదేశాలు అందాయి. ప్రస్తుత పంచాయతీ హెడ్‌క్వార్టర్‌కు కనీసం 3కి.మీ దూరం ఉండాలి. పంచాయతీ నిర్వహణకు సరిపడ ఆదాయ వనరులు ఉండాలి. కనీసం 500కిపైగా ఓటర్లు ఉండాలి.ప్రభుత్వ భవనాలు ఉండాలి.విభజనకు గ్రామసభ ఆమోదం ఉండాలి. వలేటివారిపాలెం మండలంలో లింగపాలెం పంచాయతీ నుంచి రోళ్లపాడును,చుండి పంచాయతీ నుంచి కాకర్లపాలెంను, పోలినేని చెరువు పంచాయతీ నుంచి గరుగుపాలెం గ్రామాలను విభజించాలని పలువురు వినతి పత్రాలు అందచేశారు.గతంలో చుండి నుంచి కాకర్లపాలెంను విడదీయాలని ప్రయత్నాలు చేసినా పలించలేదు.కాకర్లపాలెంలో 700 దాకా,రోళ్లపాడులో 500దాకా ఓటర్లు ఉన్నారు.ఈ రెండు గ్రామాల్లోనూ బీసీ,ఎస్సీ సామాజికవర్గం బలంగా ఉంది. ఈ రెండు గ్రామాలను నూతన పంచాయతీలుగా ఏర్పాటుకు పంచాయతీ తీర్మానాలతో తగిన ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనలు ఉన్నతాధికారులు పరిశీలనలో ఉన్నాయి.ఇకపోతే పోలినేనిచెరువు పంచాయతీలో గరుగుపాలెం, పోలినేనిచెరువు, పెదమపాలెం,వీరన్నపాలెం అను 4 గ్రామాలు ఉన్నాయి. బౌగోళికంగా చూస్తే పోలినేనిచెరువు, గరుగుపాలెంలు ఒకవైపు, వీరన్న పాలెం,పెదమ్మపాలెంలు మరో వైపు ఉంటాయి. దీంతో ఈ రెండు గ్రామాలు వివిద పనులు నిమిత్తం పోలినేనిచెరువు వెళ్లాలంటే కొంత ఇబ్బందిగానే ఉంటు ంది. తమ గ్రామానికి తగిన ప్రాధాన్యత రావాలంటే విభజన చేయలని ఆ గ్రామ తెదేపా నాయకుడు లింగా లదిన్నె వెంకటేశ్వర్లు తెలిపారు.పంచాయతీలోని ఏ గ్రామాన్నైనా కలుపుకుపోవడానికి తమకు ఇబ్బంది లేదని ఆయన అన్నారు.ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు విజ్ఞప్తిచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమే పంచా యతీల విభజనకు శ్రీకారం చుట్టడంతో హర్షించదగ్గపరి ణామమని ఆయన వివరించారు. ఈ నేపద్యంలో గరుగు పాలెంను ప్రత్యేక పంచాయతీగా విడదీయాలని గరుగుపాలెం గ్రామస్తులు అధికారులకు వినతిఎ ్త్రాలు అందచేసినట్లు చెప్పారు.ఈ మేరకు పలువురు గరుగుపాలెం గ్రామస్తులు ఆదివారం గరుగుపాలెంలో సమావేశమై తీర్మానించారు. గ్రామసభ తీర్మానం మేరకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు చెప్తు న్నారు. ఇప్పటికే మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.ప్రతిపాదిస్తున్న 3 నూతన పంచాయ తీలుగా ఏర్పడితే మొత్తం గ్రామ పంచా యతీల సంఖ్య 24కి చేరుకోనుంది.మండిలో 5వేల మంది జనాబా ఉన్నారు. 1052కుటుంబాలు ఉన్నాయి.

మాతూరు శ్రీనివాసులు రెడ్డికి సంతాపం పోలంరెడ్డి దినేష్ రెడ్డి

విడవలూరు, నవంబర్ 2 ప్రభాతవార్త : విడవలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అత్యంత ఆత్మీయులు అయిన మాతూరు శ్రీనివాసులు రెడ్డి అకాల మరణం చెందడం ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీ ఈ ఎం సి ఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు.పార్టీ పట్ల మాతూరు చూపిన నిబద్ధత, సేవాభావం ఎల్లప్పుడూ చిరస్మరణీయాలు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చి, కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలనీ మనస్ఫూర్తిగా వేడుకున్నారు. వారి కుటుం బాన్ని వ్యక్తిగతంగా పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి సంతాపం తెలిపారు.

కూటమి వైఫల్యాలను ప్రజలకు తెలియజేయండి వైసిపి యూత్ అధ్యక్షులు

సీతారామపురం నవంబర్ 2 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ సిపి యూత్ అధ్యక్షులు పూటుకూరు నాగార్జున ఆదివారం పర్యటించారు. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమరాజు ఆహ్వానం మేరకు పూటుకూరు నాగార్జున సీతారా మపురం మండలానికి వచ్చారు. సీతారామపురం బస్టాండ్ సెంటర్ వద్ద నాగార్జునకు ముద్దు కృష్ణమరాజు శాలువా కప్పి ఘనంగా స్వాగతించారు.అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభి షేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతు అతి త్వరలోనే ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్‌రెడ్డి సమక్షంలో ఉదయగిరి నియోజకర్గం అంతటా వైఎస్ఆర్ సిపి యువతతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కోటమి వైపల్యాలను మోసాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి వైసిపి హయాంలో జగనన్న చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు. అనంతరం గుండుపల్లి గ్రామంలో వైసిపి సీనియర్‌నాయకుడు మాచరాజు వెంకటేశ్వర్‌రాజు మేనల్లుడు వివాహ రిసిప్షెన్ కార్యక్రమంలో పాల్గోని నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో వైసిపియువనాయకులు రూపేష్,సిద్దయ్య, సురేంద్ర,జమీర్,శ్రీహరిరాజు,నారాయణరాజు,పవన్‌కుమార్, షబ్బీర్,అల్లూరయ్య,సురేష్‌తదితరులు పాల్గోన్నారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

వెంకటాచలం, నవంబర్ 2, ప్రభాతవార్త:కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా అభివృద్ధి శూన్యం అని నిత్యం వైసీపీ నాయకులు పై అక్రమ కేసులు తప్ప ఎక్కడా కూడా అభివృద్ధి కార్యక్రమాల పై దృష్టి సారించలేదని రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పూజిత పేర్కొన్నారు మండల పరిదిలోనే గొలగమూడి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను పేర్లుమార్చి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తప్ప ఎక్కడ కూడా ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు చేయటంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.ప్రశ్నించే నాయకులపై అక్రమ కేసులు తప్ప ఎక్కడా కూడా ప్రజలకు సరైన న్యాయం జరగలేదన్నారు.తూఫాన్ కారణంగా దెబ్బ తిన్న ప్రాంతాల్లో ప్రజల అవసరాలు గుర్తించి వారికి కావల్సిన కార్యక్రమాలు చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని గవర్నర్కు మెడికల్ కళాశాల ప్రైవేటీ కరణ పై వినతిపత్రం అందజేస్తామన్నారు.ప్రభుత్వం చేస్తున్న అవనీతి అక్రమాలపై వైసీపీ పార్టీ అండగా నిలిచి ప్రజలకు న్యాయం జరిగే విదంగా పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోహన్ నాయుడు మండల ఉప ఎంపీపీ కనపూరు కోదండరామిరెడ్డి జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎం.వెంకటశేషయ్య మండలంలోనే వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పబ్లిక్ పార్ట్నర్షిప్(పీపీపీ) అనే పేరుతో తీసుకొస్తున్న మెడికల్ కాలేజీలను వెంటనే ఆపాలి

నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 2, ప్రభాతవార్త : సీపీఐ రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేటు తీసుకొస్తున్న మెడికల్ కళాశాల వెంటనే ఆపి తక్షణ ప్రభుత్వం మెడికల్ కళాశాలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని కొత్త వెల్లంటి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మీటింగ్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్ షిప్ పేరుతోటి మెడికల్ కళాశాల నిర్మితమైతే పూర్తిగా కార్పొరేట్ చేతుల్లోకి వైద్యం వెళ్లే అవకాశం ఉందన్నారు. దని వల్ల పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఎవరికి ఆరోగ్యం భాగా లేకపోయినా చనిపోవడం తప్ప మరో మార్గం ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా పొట్టేపాలెం, ములమూడి కలుజుల దగ్గర వెంటనే బ్రిడ్జిలు నిర్మించే విధంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా కందమూరు రోడ్డు ఇంకా రూరల్ మండలంలో ఉన్నటువంటి అనేక గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారులు చొరువ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పై కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మముజుల దశరధ రామయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు పి.జిలాని ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లీలామోహన్, నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి వై.ఆదినారాయణ, నాయకులు హరి, మాజీ నాయకులు సునీల్, రాజగోపాల్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కైకేయి ద్వాదశి క్షీరాబ్ధి పూజలు

కోవూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే ద్వాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టు కింద ఉన్న శ్రీ కృష్ణ భగవానుడికి పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇకనైనా మారండి.. మీ బతుకులు మార్చుకోండి

కోవూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా, కేడీలుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు ఆదివారం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై ఖదీర్‌బాషా కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమా నితులుగా వివిధ కేసుల్లో ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అటువంటి వారు పాత జీవితానికి స్వస్తి చెప్పి తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఇటువంటి వారు దౌర్జన్యాలకు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

చేపల వేటకు వెళ్లి బోటు నుండి జారిపడి వ్యక్తి మృతి

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త : సముద్రానికి చేపలు వేటకు వెళ్లి బోర్డు నుండి జారిపడి పెదరాముడు పాలెం గ్రామానికి చెందిన కాటంగారి బ్రహ్మయ్య (34) మృతి చెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ పెదరాముడి పాలెం గ్రామానికి చెందిన కాటంగారి బ్రహ్మయ్య తేదీ శనివారం రాత్రి గ్రామస్తులతో కలిసి బోగోలు మండలం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లో నుండి బోటులో చేపల వేటకు వెళ్లి తుమ్మలపెంట గ్రామ సమీపంలోని సముద్రంలో చేపలు పడుతుండగా బ్రహ్మయ్య ప్రమాదవశాత్తు బోటులోంచి కిందపడిపోయినట్లు తెలియజేశారు. అలల దాటిక బ్రహ్మయ మృతదేహం పెదరాముడుపాలెం సముద్రం ఒడ్డుకు కొట్టుకొని వచ్చినట్లు తెలియజేశారు.మృతుడి భార్య అయిన గాయత్రి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు.మృతుడికి భార్య ఇద్దరు మగపిల్లలు ఉన్నారన్నారు. మృతదేహాన్ని కావలి రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి, మెరైన్ ఎస్ఐ జానకిరామ్ రెడ్డి పరిశీలించడం జరిగింది. కావలి రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రవేటి కరణపై ప్రజల నుండి వ్యతిరేఖిత

మనుబోలు నవంబర్ 2 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ఆదేశాల మేరకు మనుబోలు మండల వైఎస్ఆర్‌పార్టీ అధ్యక్షులు బొమ్మి రెడ్డి హరి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యకళాశాల ప్రవేటి కరణపై వ్యతిరేఖంగా కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమాన్ని మనుబోలులోని తూర్పు మరియు పడమర వీదులలో ఆదివారం నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా ప్రవేటి కరణపై వ్యతిరేఖతను వారి సంతకాల రూపంలో తెలియ చేస్తున్నారని ఈ సంతకాల ద్వారా ప్రజల పూర్తి మద్దతుతో వైద్య కళాశాలల ప్రవేటికరణను సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి సారధ్యంలో అడ్డుకునేందుకు మాశక్తికి మంచి కృషి చేస్తామని హరిగోపాల్‌రెడ్డి తెలి పారు.ఈ కార్యక్రమంలో ముంగర రవీంద్రారెడ్డి దుగ్గన వేణుగో పాల్ రాయి మధు ,దుగ్గన సూరి ,వెంకటరమణయ్య, తుపాకుల గిరి తదితరులు పాల్గోన్నారు.

చెన్నపల్లిపాలెంలో కోటి సంతకాల సేకరణ

తోటపల్లి గూడూరు, నవంబర్ 2 ప్రభాతవార్త: మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారం రెడ్డి చిన్న బుజ్జి రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయ డాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ నిర్ణయం వల్ల పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు పెద్ద ఎత్తున నష్టపో తారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించి మెడికల్ కళాశాలలను ప్రభుత్వ పరంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయ స్సార్సీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పునాదులు వేసి, వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపి నందుకు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు పేట సుమన్, తిరుమూసి వంశీకృష్ణ, తిరుమూసి ప్రతాప్, జి. మనోజ్, తిరుమూసి సాయి, కైలాసం, శశి మరియు స్థానిక వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వలన ప్రజలకు తీవ్రమైన అన్యాయం మాజీ మంత్రి ప్రసన్న దామేగుంటలో కోటి సంతకాల స్వీకరణ

కొడవలూరు, నవంబర్ 2 ప్రభాతవార్త:మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వై.యస్.ఆర్.సీ.పీ ఆధ్వర్యంలో కొడవలూరు మండలం దామేగుంట గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు నిర్వహించారు.ఈ సందర్భ ంగా మాజీ మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు ఆమోదించబడ్డాయని, వాటిలో వైసీపీ ప్రభుత్వంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం కావడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఇప్పుడు వాటినన్నింటినీ ప్రైవేటీకరణ చర్యలకు దారితీస్తూ పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తోందని విమర్శించారు.ఈ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు అందాల్సిన మెడికల్ సీట్లు దక్కకపోవడం, అలాగే సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందకపోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని దీనికి వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యం ఏరులై పారుతుందని ప్రతి గ్రామంలో 5 నుండి 10 బెల్ట్ షాపులు టిడిపి నాయకుల మద్దతుతో నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మంత్రి జోగు రమేష్ ను నకిలీ మద్యం కేసులో అక్రమంగా అరెస్టు చేశారని దీనికి సూత్రధారులు చిత్తూరు జిల్లాకు చెందిన జై చంద్ర



రెడ్డి జనార్దన్ రావులు అన్నారు. చంద్రబాబు లోకేష్ లు సిట్ ట్ అధికారుల ద్వారా వైసీపీ నాయకుల పైఅక్రమకేసులుబనాయిస్తున్నారన్నారు. కాపు సామాజిక వర్గం సమస్యలు తీర్చేందుకు పవన్ కళ్యాణ్ ని చూసి చంద్రబాబుకు ఓట్లు వేశారని కానీ పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తుంటే 16 నెలల నుంచి పవన్ కళ్యాణ్ ఎక్కడ తిరిగారో చెప్పాలన్నారు. పదవులు, అధికారం శాశ్వతం కాదని అది ప్రజల ఆశీర్వాదం అన్నారు.బయటకు వచ్చి ప్రజల సమస్యలపై పోరాడి వెంకట్రావు కొడుకుగా చిరంజీవి తమ్ముడు గా మంచిపేరు సంపాదించుకోవాలన్నారు.అదేవిధంగా ప్రజలకు ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రజా ఉద్యమం పేరుతో ఈనెల 11వ తేదీన కోవూరు బజార్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, కొండూరు అనిల్ బాబు, చిమటా హరిత, సర్పంచ్, చిమటా శేషగిరి కన్వీనర్, కొట్టే మల్లికార్జున రావు, మాజీ నీటి సంఘాల అధ్యశులు,మాజీ సర్పంచ్ అనికేపల్లి వెంకటరత్నం, అన్నం రాజశేఖర్ వేటగిరి జనార్ధన్ అరికొండ సుధాకర్, భువనేశి సుధాకర్ మరియు జిల్లా, నియోజకవర్గ, మండల వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

గంధ మహోత్సవ పోస్టర్‌లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త:కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద శ్రీశ్రీశ్రీ నాగూరు మీరా స్వాముల వారి గంధ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా ండ్డి కావలి టిడిపి కార్యాలయం నందు ఆవిష్క రించడం జరిగింది. ఈనెల 30వ తేదీన జరిగే గంధ మహోత్సవ కార్యక్రమానికి తప్పక విచ్చేయాలని ఎమ్మెల్యే ని ముస్లిం సోదరులు, సోదరీమణులు కోరడం జరిగింది. తప్పక విచ్చేస్తారని ఎమ్మెల్యే దగుమాటి వారికి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్‌పై వినియోగదారులు దృష్టి సారించాలి

కోవూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సౌర విద్యుత్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి అన్నారు. కోవూరులోని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకమైన దృష్టి సారిం చిందన్నారు. దీనికి సంబంధించి అన్ని ప్రాంతాల్లో తమ విద్యుత్ సిబ్బంది, అధికారుల సహకారంతో అవగాహన సదస్సులను నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ సౌర విద్యుత్ వలన వారికి విద్యుత్ ఆదా కావడమే కాకుండా ఆదాయంతో పాటు మెరుగైన విద్యుత్ సేవలు వారికి అందుతాయన్నారు. మూడు కిలోవాట్‌ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 1.60 లక్షలు ఖర్చు అయితే అందులో 78 వేలు రాయితీగా వస్తుందన్నారు. దీని వలన వాతావరణం కూడా ప్రశాంతంగా ఉండి ఇంధన వనరుల పరిరక్షణకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సౌర విద్యుత్ ప్రాజెక్టు ద్వారా నెలకు సుమారు 300పైగా యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉన్న ప్రాంతాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో వడం జరిగిందని, ఇప్పటివరకు 2000 మందికి పైగా ఈ పథకంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయడంజరిగిందన్నారు.అదేవిధంగా మిగతా వర్గాల వారికి సంబంధించి 39 ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిం దన్నారు. త్వరలో వ్యవసాయ పంపు సెట్లు కూడా ఈ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు.దీని వలన రైతులకు ఎంతగానో ఉపయోగం కూడా ఉంటుందన్నారు. ఇటు వం టి మంచి పథకాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు.దీనికి సంబంధించి విద్యు త్ విని యోగదా రులకు సందేహాలు ఉంటే స్థానికంగా ఉన్న మా శాఖ ఏఈలను కానీ, సిబ్బందిని కానీ సంప్ర దించాలన్నారు.

కల్లుగీత కార్మికుడి మృతికి నివాళులర్పించిన ఎమ్మేల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మనుబోలు నవంబర్ 2 ప్రభాతవార్త :కల్లుగీత కార్మికుడు కోడూరు శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెం దాడు. విషయం తెలుసుకొని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదివారం శ్రీనివాసులు మృతదేహాన్ని సందర్శించి వారి కుటు ంబసభ్యులను పరామర్శించారు. శ్రీనివాసులు ఎలా మృతి చెందాడు అన్న విషయాన్ని కుటుంబసభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. శనివారం నాడు పొలంలో పనిచేస్తుండగా హఠాత్తుగా గుండెపోటుకు గురై కింద పడి మృతి చెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు.సర్వేపల్లి నియో జకవర్గం తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజాగౌడ్‌కి శ్రీనివాసులు స్వయాన పిల్లనిచ్చిన మామ కావడంతో చంద్రమోహన్‌రెడ్డి రాజాగౌడ్‌ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిడిపినాయకులు గాలి రామృకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, సాని వెంకటరమణయ్య, ముంగర విజయ్‌రెడ్డి.దండు చంద్రశేఖర్‌రెడ్డి, జితేంద్ర గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

వెంకన్నపాలెం మత్స్యకారుల కష్టసుఖాల్లో తోడుగా టీడీపీ

170 కుటుంబాలకు తుఫాన్ పరిహారంగా నిత్యావసరాల పంపిణీ

తోటపల్లి గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త
మండలంలోని వెంకన్నపాలెం మత్స్యకారపాలెంలో ఆదివారం తుఫాన్ బాధిత మత్స్యకార కుటుంబాలకు సహాయంగా నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 170 మంది మత్స్యకారులకు 50 కిలోల బియ్యం, చక్కెర, కందిపప్పు, ఉర్లగడ్డలు, ఎర్రగడ్డలు, నూనె వంటి సరుకులు అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షులు కో

దగదర్తిలో శానిటేషన్ చర్యలు

దగదర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త : దగదర్తి మండల ప్రాంతంలో ఈ మధ్య కురిసిన వర్షాలకు రోడ్ల మీద నీరు నిలబడి బురదమయమైంది. రోడ్లన్ని అధ్వాన స్థితికి చేరాయి. దీంతో ప్రతి గ్రామంలోనూ బ్లీచింగ్ చల్లి, శానిటైజ్ చేసినట్లు మండల అధికారి ఎంపీడీవో వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రజలకు ఏం ఇబ్బంది ఉన్నా సచివాలయానికి వెళ్లి పంచాయతీ సెక్రటరీకి చెప్పవచ్చన్నారు. ఈ మధ్య వచ్చిన వార్త పత్రికా ప్రకటన ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుని రావడం ఎంతో బాగుందని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలియజేశారు. దగదర్తి మండల ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ దోమలు రాకుండా బ్లీచింగ్, శానిటైజ్ చేసినట్లు తెలిపారు. వీరితో పాటు గ్రామ సచివాలయ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

భగవద్గీత పై అవగాహన లేని టీటీడీ బోర్డు సభ్యులు రాజీనామా చేయాలి



నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 2, ప్రభాతవార్త : శ్రీకృష్ణ పరమాత్ముడు బోధించిన భగవద్గీత కేవలం అర్జునునికి ఉపదేశించిన సారాంశమే కాదు, అణచివేతకు గురైన పాండవుల పక్షాన నిలిచి సమస్త మానవాళికి ప్రబోధించిన ధర్మసంస్థాపనా సారాంశమని బీజేపీ నేత మిడతల రమేష్ అన్నారు. ఆదివారం నెల్లూరులోని మూలాపేట శ్రీకృష్ణ ధర్మరాజ స్వామి దేవాలయం వద్ద శ్రీకృష్ణుని పూజించి టీటీడీ బోర్డు సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు వైఖరిని ఆయన నిరసించారు. ఎమ్మెల్యే రాజు తన నియోజకవర్గంలోని ఓ సమావేశంలో ప్రసంగిస్తూ భగవద్గీత పై అవగాహన రాహిత్యంతో చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. మహాభారత యుద్ధ సమయంలో పాండవులు తన వారితోనే యుద్ధం తగదని మంచితనంతో క్షమాబీతిని ప్రదర్శిస్తే, సమాజ శ్రేయస్సు కోసం శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీత ద్వారా సామాజిక న్యాయాన్ని బోధించారని తెలిపారు. అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, రష్యా, స్పానిష్ దేశాలలో భగవద్గీతపై నిరంతర అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. నెదర్‌ల్యాండ్, ఫిన్లాండ్ దేశాలలో బారతీయ విద్యార్థుల కోసం 5వ తరగతి వరకు భగవద్గీత నేర్పుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో అటామిక్ బాంబు పితామహుడుగా పేరున్న క్రిష్టఫర్, 1945 లో అటామిక్ బాంబు ప్రయోగానికి ముందు భగవద్గీతను పఠించారని చరిత్ర చెబుతోందన్నారు. అలాంటి భగవద్గీతపై అవగాహన లేని వ్యక్తులు పాలక మండలిలో కొనసాగడం మంచి పరిణామం కాదన్నారు. ఎమ్మెస్ రాజు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, ఏవీ సుబ్బయ్య, నరాల సుబ్బారెడ్డి, కందుకూరు శివకుమార్, నారాయణ యాదవ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ

నెల్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త -వైద్యం : ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం డయల్ యువర్ ఏపీఎ స్పీడీసీఎల్ సీఎండీ కార్యాక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థలో మొట్టమొదటిసారిగా డయల్ యువర్ సీఎండీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వినియోగదారులు మొబైల్ నంబర్ 8977716661కు కాల్ చేయడం ద్వారా తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వినియోగదారులు మొబైల్ నంబర్ 9133331912 కి చాట్ చేయడం ద్వారా కూడా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ప్రేషర్స్ డే

ముత్తుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త: ముత్తుకూరు మండలంలోని పిడతపోలూరులో వున్న ఎస్ఆర్ జూనియర్, రెసిడెన్సీ కళాశాలలో ఆదివారం ఫ్రెషర్స్ డేని ఘనంగా నిర్వహించారు. అలాగే ఫారెవెల్ డే సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ డీన్ అరవింద్, జోనల్ ఇంచార్జీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులతో సీనియర్ లు స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడవద్దని, ర్యాగింగ్ చేయడం చట్ట విరుద్ధం అన్నారు. ర్యాగింగ్ చేస్తే జైలు, జరిమానా ఉంటుందని హెచ్చరించారు. అలాగే తమ కళాశాలలో విద్య పూర్తి చేసిన వారు ఉన్నత విద్యను అభ్యసించి కళాశాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు డాన్స్ ఆహుతులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోర్ డీన్ అరవింద్, జోనల్ ఇంచార్జీ శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపాల్ అమరేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ జయప్రకాష్, ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, గర్ల్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రవీణ, ఏ ఓ కోదండ రామయ్య, అధ్యాపకులు, తల్లిదండ్రులు, స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకర్ల పెళ్లి కానుక



వింజమూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : వింజమూరు మండలం బొమ్మరాజుచెరువు గ్రామం ఎస్సీ కాలనీలో ఆత్మకూరి కొండయ్య లక్ష్మమ్మ దంపతుల కుమార్తె మాధవి వివాహం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ కాకర్ల ట్రస్టు తరుపున పేద కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10వేలు పెళ్లి కానుకగా స్థానిక నాయకులు చేతుల మీదుగా మాధవి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కాకర్ల సురేష్ ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందిస్తారని, ఆయన చేస్తున్న సేవలు ప్రజల మనసులో నిలిచేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, నాయకులు ఎర్రగుంట రమణారెడ్డి, దేవరపాటి వెంకటేశ్వర్లు, దేవరపాటి పెంచలయ్య, బక్క మాలకొండయ్య, ఆత్తమకూరి ఆదినారాయణ, దేవరపాటి గోవిందమ్మ తదితరులు పాల్గొని ఆశీస్సులు అందించారు.

కొండబిట్రగుంట లో నగరసంకీర్తన

బిట్రగుంట నవంబరు 2 ప్రభాతవార్త: బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో ఆదివారం సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9 వ నగరసంకీర్తన కార్యక్రమం జరిగింది. సనాతన ధర్మం, హిందూ మతం సంరక్షణ, భక్తిభావం పెంపొందించాలనే ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుండి విచ్చేసిన పీఠదిపతులు పాల్గొని హిందూ మత విశిష్టతను తెలియజేసారు. అంతకుముందు భక్తులతో కొండమట్టూ ఓం నమో వెంకటేశాయ నామం హోరేత్తిస్తూ గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమం లో సమరసత ఫౌండేషన్ విభాగాల బాధ్యులు, భజన బృందాలు పాల్గొన్నారు.

క్రీడా పోటీలలో హోరాహోరీగా తలపడ్డ విద్యార్థులు

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త: డి.ఆర్ పేరు మీద నిర్వహించే డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో డాక్టర్ డి.ఆర్ విశ్వోద యబాలల దినోత్సవం రెండ వరోజు ఆదివారం జవహర్ భారతి కళాశాలలో మిల్కాసింగ్ ప్రాంగణంలో వాలీబాల్ , కబడ్డీ , బాల్ బ్యాడ్మింటన్ ,ఖోఖో ,షటిల్ బ్యాడ్మింటన్ , టేబుల్ టెన్నిస్ గేమ్ లలో పోటీలు జరిగాయి.షుమారు అన్ని ఈవెంట్స లలో50 పాఠశాలల విద్యార్థులు హోరాహోరీగా తలపడ్డారు. ఉత్సాహంగా కేరింతలతో విద్యార్థులు తమ ప్రతిభను చూపారు.విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ పి.డి ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈపోటీల నిర్వహణలో మణికంఠ, బ్రహ్మాయ్య,ఏడుకొండలు, భాస్కర్, ఎల్ ఎన్ శిరీష్, టీపీ రమణ,జగన్నాధం,హరికృష్ణ, భార్గవ్ తదితరులు తమ సహకారం అందించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపచేయాలి

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపాలిటీలో పనిచేసే ప్రతి కార్మికుడికి వర్తింపచేసేటట్లు ఆదేశాలు జారీచేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూరమామిళ్ల సుబ్బరాయుడు,సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయిలు తెలియజేశారు. కావలి పట్టణంలోని ఏరియా వైద్యశాల ఎదురుగా ఉన్న స్వామి గ్రాఫిక్స్ వద్ద కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపాలిటీ లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి వర్తింపజేయాలని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇల్లు, స్థలం ,ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయకుండా ఆపాలని తెలియజేశారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు కష్టపడి జీవిత బీమా సంస్థలలో బీమా చేస్తే మోడీ సర్కార్ అదాని అప్పులపాలై కటిక పేదరికంలో ఉన్నాడని ఆసొమ్మును ఆదానికి దారి మళ్ళించడం దుర్మార్గం అన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని తెలియజేశారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మొందా తుఫాన్ కారణంగా మున్సిపల్ కార్మికుల సమ్మెను వాయిదా వేయటం జరిగిందని తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యను పరిష్కరించుకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని బాషా, సిపిఐ కార్యవర్గ సభ్యులు పోకూరు మాలకొండయ్య, సిపిఐ సహాయ కార్యదర్శి ఎన్. రమణయ్య ,మున్సిపల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లి అంకయ్య,అధ్యక్ష కార్యదర్శి తన్నీరు వెంకటేష్ ,ఎండ్లూరి ఆదినారాయణ, పి. సుబ్బరాయుడు, సిపిఐ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, చేవూరు కొండయ్య, దమ్ము దుర్గా బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ,సామాజిక వేత్త మాలకొండ రెడ్డి, ప్రభావతి, బోయ శీను మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కూటమి ప్రభుత్వం కుప్పకూలిపోవడం ఖాయం



పొదలకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎన్నికలు 2027లో జరిగినా 2029లో జరిగినా కూటమి ప్రభుత్వం కుప్ప కూలిపోవడం ఖాయమని మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన జరుగుతుందని చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలి అక్రమ అరెస్టులు చేసుకుంటూ అరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పొదలకూరు పట్టణంలోని పంచాయితీ బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాకాణి రాకను స్థానిక నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, విద్యార్థులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమని చంద్రబాబుకు అక్రమ కేసులు తప్ప ప్రజల గురించి ఏ మాత్రం ఆలోచన లేదని అన్నారు. తాజాగా చంద్రబాబు బి ఫామ్ ఇచ్చిన వ్యక్తి ప్రధాన ముద్దాయిగా ఉన్న నకిలి మద్యం కేసులో సంబంధం లేని జోగి రమేష్‌ని అక్రమ అరెస్టు చేయడాన్ని గుర్తు చేసారు. ఎన్నికల ముందు బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ అన్న చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు ఎగ్గొట్టారన్నారు. కోట్ల విలువైన ప్రజా ఆస్తులను చౌకగా ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేసి సొమ్ము చేసుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు నిర్ణయంతో పేద కుటుంబాలకు వైద్య విద్యతో పాటు వైద్యం కూడా భారమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో జగన్ నాయకత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అందించని విధంగా ప్రభుత్వం సేవలందించిందన్న విషయాన్ని ప్రజలు మరచిపోరని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రానికి 17 కొత్త మెడికల్ కళాశాలలు మంజూరు చేయించి, ఏడు మెడికల్ కళాశాలలు పూర్తి చేయించి, 10 మెడికల్ కళాశాలలు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని, చంద్రబాబు నాయకత్వాన్ని నమ్ముకుని వైసిపి శ్రేణులను, కార్యకర్తలను, అభిమానులను ఎవ్వరు ఎటువంటి ఇబ్బందికి గురి చేసినా, దాడులు చేసినా పక్కాగా రాసి పెట్టుకోమని కార్యకర్తలకు తెలుపుతున్నానని, తదుపరి తమ ప్రభుత్వంలో అందరి భరతం పడతామని ఏ ఒక్కరిని వదలబోమని కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపుతూ స్పష్టం చేసారు.

– యూరియా కోసం మరో సారి జైలుకు వెళ్ళడానికి సిద్ధం – కాకాణి

వైఎస్ఆర్‌సిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆయన రాకకు స్వాగతిస్తూ వచ్చిన భారీ రైతాంగాన్ని గురించి మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం నర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటం చేసి మరో సారి జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని కాకాని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియా అందించలేక, యూరియా కార్డులు పంపిణీ చేస్తుందన్నారు. రైతులకు సమృద్ధిగా యూరియా అందకపోతే రైతుల పక్షాన నిలబడి పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8న ఏపీజీఈఏ తాలూకా యూనిట్ ఎన్నికలు

కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజీఈఏ కోవూరు తాలూకా యూనిట్ ఎన్నికలు ఈ నెల 8వ తేదిన స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ఆర్. శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ అదే రోజు సర్వసభ సమావేశంతో పాటు కోవూరు తాలూకా యూనిట్ ఎన్నికలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కోవూరు తాలూకా యూనిట్ పరిధిలో కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలానికి సంబంధించిన ఏపీజీఈఏ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ సమావేశానికి తప్పక హాజరై ప్రజాస్వామ్య ధోరణిలో ప్రతినిధులను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ ఎన్నికలకు జె. సురేష్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

రాపూరులో జోరుగా కోటి సంతకాల సేకరణ

రాపూరు,నవంబరు02ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్సార్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు, వెంకటగిరి నియోజవకర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాలతో,పార్టీ రాష్ట్ర సభ్యులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి పర్యవేక్షణలో రాపూరు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జోరుగా సాగుతుంది.పంగిలి,చెర్లోపల్లి,తెగచర్ల,గ్రామాలతో పాటు, సంక్రాంతిపల్లి పంచాయితీలో వంకిపోలు కోటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో, రాపూరు పట్టణంలో పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియ వెంకటగిరి నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ ఖాధర్ భాషా ఆధ్వర్యంలో రాపూరులో ఈ కోటి సంతకాల సేకరణ వేగవంతంగా జరుగుతుంది. ఈ సంతకాల సేకరణ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు విజయవంతం చేయాలని మండల పార్టీ ఆధ్యక్షుడు బోడ్డు మధుసూధన్ రెడ్డి, వెంకటగిరి నియోజకర్త వాలంటీర్ సెల్ అధ్యక్షుడు దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డిలు పిలుపునిచ్చారు.

అయ్యప్ప ఆలయంలో 18వ రోజుకు చేరిన మండలకాల భిక్ష

రాపూరు, నవంబరు 2, ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండలకాల దీక్షా కార్యక్రమంలో బాగంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఆదివారం 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉదయం అయ్యప్ప స్వామి వారి ఆలయంలో శ్రీ మహాగణపతి హోమం, పూజలు నిర్వహించారు. మద్యాహ్నం శ్రీ మహావిష్ణువుకు, శ్రీ అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున వచ్చిన అయ్యప్ప, గోవింద, శివ స్వాములు, భక్తులకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ భిక్ష కార్యక్రమానికి ఉభయకర్తలుగా రాపూరు లోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల అధినేత బులగాకుల మునీంద్రా రెడ్డి, స్వాతి దంపతులు, బులగాకుల మునిరెడ్డి రత్నమ్మ, బండి శంకర రెడ్డి, నరసమ్మ దంపతుల వ్యవహరించారు. పెద్ద ఎత్తున అయ్యప్ప, గోవింద, శివ స్వాములు ఈ భిక్ష కార్యక్రమంలో పాల్గోని భిక్ష స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతల కుటుంబసభ్యులతో పాటు, ఆలయ కమిటీ సబ్యులు పాల్గోన్నారు.

జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

నెల్లూరు క్రైమ్, నవంబర్ 2, ప్రభాతవార్త: జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, జిల్లా యస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు, నేరచరిత్ర గల నేరస్థులు ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజా శాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదని, ఎవ్వరిని ఉపేక్షించమని, పద్ధతులు మార్చుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్పి ఈ సందర్భంగా హెచ్చరించారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలకు, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు పలు హెల్ప్ లైన్‌లు అందుబాటులో ఉన్నాయని, రౌడీయిజం చేస్తే నిముషాలలోనే పోలీసుల దృష్టికి చేరుతుందని, అందుకు తగ్గట్టుగానే పోలీసుల ప్రతి చర్యలు కూడా అదే స్థాయిలో ఉంటాయని స్పష్టం చేశారు. రౌడీ, కెడి, డిసి కదలికలపై పటిష్ఠ నిఘాతో పాటు ప్రజా శాంతికి ఏమాత్రం భంగం కలిగిస్తే పిడి చట్టం ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపకల్పన చేశామని, మారుమూల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలు ఏర్పాటు చేసామని, బీట్లు పటిష్టంగా అమలు పరుస్తున్నామని ఆమె పేర్కొన్నారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని హితవు పలికారు. జిల్లాను ప్రశాంత జిల్లాగా ఉంచుతూ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసుల విధులు నిర్వహిస్తున్నారని, గతంలో నేరాలకు పాల్పడిన ముద్దాయిలపై నిఘా పెంచామని తెలిపారు. ప్రతి నేరస్తుడిపై పటిష్ఠ నిఘా నిరంతరం ఉంటుందని, నేర ప్రవర్తనను మానుకొని ప్రజలతో సహేతుకంగా మెలుగుతూ ఎవరికీ ఎటుంటి ఇబ్బంది కలిగించకుండా జీవించాలని సూచించారు. నేరాలకు పాల్పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని హితవు పలికారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. తమ ప్రాంతాలలో ఏదైనా అల్లర్లు, గొడవలు జరిగితే వెంటనే సదరు సమాచారాన్ని డయల్ 112కి గానీ, దగ్గరలోని పోలీస్ పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎస్పీ సూచించారు.

కావలి 26వ వార్డ్ నందు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త: కావలి మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు నందు ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ వేమిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి.ప్రసూన దంపతుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నందున దీనిని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టడం జరిగింది.కోటి సంతకాల సేకరణ అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర గవర్నర్ కు అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడారు కోటి సంతకాల కార్యక్రమానికి 26వ వార్డు నందు విశేష స్పందన లభించిందని తెలియజేశారు.వార్డు ప్రజలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తరలివచ్చి సంతకాలు చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు.మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శాసనసభ్యులుగా చూడాలన్నది వార్డు ప్రజలు ఆకాంక్ష అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేకపాటికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

నెల్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త-విద్య : దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆదివారం నగరంలోని స్థానిక డైకస్ రోడ్డులోని గౌతంరెడ్డి నివాసంలో గౌతమ్ రెడ్డి చిత్రపటానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలలు వేసీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లడుతూ పరిశ్రమల శాఖ మంత్రిగా మేకపాటి గౌతమ్ రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను గుర్తు చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వీపీఆర్ నేత్ర ప్రారంభం

వరికుంటపాడు, నవంబర్ 2, ప్రభాతవార్త : ప్రజా సేవలో మరో ముందడుగు వేస్తూ పీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర ఉచిత కంటి వైద్య శిబిరం బస్సును ప్రారంభోత్సవం మండలంలోని రామాపురం గ్రామము వద్ద జరగనున్న కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌లు ప్రారంభించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు తెలిపారు. వీపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద ప్రజలకు కంటి సమస్యలను అక్కడి అక్కడ పరిష్కారం చూపేలా ఓ మహోత్తర కార్యక్రమానికి వేమిరెడ్డి దంపతులు శ్రీకారం చుట్టారని కాబట్టి మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు తెలిపారు.

ఎస్ఈఐఎల్ ఎనర్జీకి యుబిఎస్ ఫోరమ్ ఉత్తమ

సామాజిక సేవా కార్యక్రమం అవార్డు

ముత్తుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, యుబిఎస్ ఫోరమ్ నిర్వహించిన 15వ వార్షిక కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమ్మిట్ అవార్డ్స్ 2025లో ఉత్తమ సామాజిక సేవా కార్యక్రమం అవార్డును అందుకున్నట్లు ఆదివారంప్రకటించింది. ఈ అవార్డును కంపెనీ తరఫున సిఎస్ఆర్ హెడ్ అల్బర్ట్ డేవిడ్ పీటర్, సిఎస్ఆర్ సీనియర్ మేనేజర్ ఎస్. కామేశ్వరరావు, బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సిఈఓ జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో గ్రామీణ ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచడంలో మా నిరంతర కృషికి ఈ గుర్తింపు లభించడం పట్ల మేము గర్వపడుతున్నారు. ఈ అవార్డు మా బృందం యొక్క అంకితభావం, సామాజిక అభివృద్ధిపట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. సిఎస్ఆర్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ, సామాజిక బాధ్యతలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి కృషి చేస్తామని అన్నారు. తమ ఆరోగ్య సేవా కార్యక్రమాల ద్వారా, ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఈ ప్రాంతంలోని వేలాది ప్రజల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసిందన్నారు. ప్రధాన విజయాలు మొబైల్ మెడికల్ యూనిట్లు, దూరప్రాంత గ్రామాల్లో 15,000 మందికి పైగా వ్యక్తులకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు, 30,000 మందికి పైగా రోగులకు టెలీమెడిసిన్ ద్వారా వైద్య సలహాలు అందించడం, కంటి పరీక్షా శిబిరాలు, 15,000 మందికి పైగా వ్యక్తుల కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేయడం, శ్రవణ పరీక్షా శిబిరాలు, 18,000 మందికి పైగా వ్యక్తుల చెవిపరీక్షలు నిర్వహించి, వినికిడి సహాయ పరికరాలు అందిస్తున్నారు. ఈ నిరంతర ప్రయత్నాలు, సమగ్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ యొక్క దృఢమైన నిబద్ధతను స్పష్టం చేస్తారు.

ఆత్మకూరు చెరువులో యువకుడు గల్లంతు

ఆత్మకూరు, నవంబరు2,ప్రభాతవార్త : పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మహేష్ (27) ఆత్మకూరు పట్టణంలో ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నాడని ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని పోలీసులు తెలిపారు. వాటర్‌ప్లాంట్ సమీపంలో ఉన్న ఈచెరువులో ఈతకు దిగిన మహేష్‌కొద్దిసేపటికే నీటి మునిగి గల్లంతయ్యాడు. తాను ఈతకొట్టలేకపోతున్నానని భారంగా ఉందంటూ తనను రక్షించమని మహేష్ కేకలు వేశాడని, అతన్ని రక్షించే ప్రయత్నం చేసినా ఫలించక నీటమునిగిపోయినట్లు ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు.ఇక్కడికి చేరుకున్న ఆత్మకూరు సిఐ గంగాధర్ వారి సిబ్బంది, ఫైర్ సిబ్బంది నీటిలో గల్లంతైన మహేష్ జాడకోసం తీవ్రంగా గాలింపు చేపట్టారు. ఇంకా అతని జాడ లభించలేదు. విషయం తెలిసి చెరువువద్దకు జనం భారీగా చేరుకున్నారు.

వైభవంగా దామోదర కల్యాణం

కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లఓ వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థా నంలో కార్తీక మాసంలో వచ్చే ద్వాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రధా న అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో దామోదర కల్యాణం కార్యక్రమాన్ని కడు కమనీయంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ విశిష్టతను పాల్గొ న్న భక్తులకు వివరించారు. అ నంతరం పూజలో పాల్గొ న్న భక్తులకు ఉసిరి చెట్ల ను సుబ్బరామయ్య స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అ నంతరం అ న్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శేఖర్‌స్వామి, మురళిస్వామి, వంశీ స్వామి, సాయి స్వామి, శ్రీనివాసులు స్వామి, తదితరులు ఉన్నారు.

ఘనంగా మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి

సంగం నవంబర్ 2 ప్రభావార్త: సంగం బ్యారేజి వద్ద మాజీ మంత్రి .వైసిపి నాయకులు మేకపాటి గౌతంరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కంఠాబత్తిన రఘునాద్‌రెడ్డి పలువురు వైసిపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి లర్పించారు.ఈ సందర్భంగా రఘునాదరెడ్డి మాట్లాడుతు మచ్చలేని నాయకులు మేకపాటి గౌతంరెడ్డి అని కొనియాడారు. ఆయన బాహ్యంగా మామద్యలేకపోయినా మాహృదయాలలో చిరస్థాయిగా ఉంటారని అన్నారు.ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.



స్వామి చల్లని చూపులు కావలి నియోజకవర్గం ప్రజలపై ఉండాలి

కావలి,నవంబర్2,ప్రభాతవార్త: అయ్యప్పస్వామి చల్లని చూపులు కావలి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కోరారు.కావలి ముసునూరు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు కావలి బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. ఆయనకు బ్రాహ్మణ మహా సంఘం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగుమాటి స్వామి వారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడారు అయ్యప్ప స్వామి సేవలో బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు .బ్రాహ్మణులు అంటే చాలా ఇష్టమని నా విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని తెలియజేశారు. బ్రాహ్మణులు మన సనాతన సంస్క్ళృతికి ఆధారస్తంభాలని వారి పూజలు, హోమాలు,వేదపారాయణాలు,సమాజానికి శుభఫలితాలు తీసుకువస్తాయని భావోద్వేగంగా తెలిపారు. స్వామివారి కృప కటాక్షాలతో ప్రజలందరికీ శాంతి, ఆనందం కలగాలని కోరుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కావలి బ్రాహ్మణ మహా సంఘం అధ్యక్షులు పివీఎస్ ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ నందనవనం మధుసూదన్ రావు మరియు బ్రాహ్మణ మహా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నిరూపయోగంగా విలేజ్ హెల్త్ క్లీనిక్

నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 2, ప్రభాతవార్త గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యాన్ని చేరువ చేయాలన్న సదుద్దేశంతో నిర్మించిన వైద్యశాఖ భవనాలు కొన్ని ప్రాంతాల్లో నిరూపయోగంగా మారాయి. అందుకు సాక్ష్యమే నెల్లూరు రూరల్ మండలం కొండ్లపూడిలో నిర్మించిన గ్రామీణ వైద్యశాల ఈ భవనాన్ని రెండున్నర ఏళ్ల క్రితం అప్పటి వైసీపీ ప్రభుత్వంలో నిర్మించారు. నిర్మించిన నాటి నుంచి ఎలాంటి వైద్య సేవలు ప్రారంభించకపోవడంతో భవనం చుట్టూ ముళ్ళచెట్లు, పిచ్చి మొక్కలు మొలిచి లక్ష్యానికి దూరంగా దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఈ భవనం ప్రారంభం కాకముందే శిధిలావస్థకు చేరుకుంటుంది. ఈ విలేజ్ హెల్త్ క్లీనిక్ వెలివేషన్ అంతా పూర్తి కావచ్చినా లోపలి భాగం మాత్రం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ప్రారంభానికి నోచుకోని ఈ భవనంపై వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సారించి గ్రామీణులకు వైద్యాన్ని చేరువ చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్న ఇలాంటి భవనాల వల్ల ఆశించిన లక్ష్యం నెరవేరకపోగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ఉపాధ్యాయ వృత్తి ఓ పవిత్ర యజ్ఞం

నెల్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త-విద్య : ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం ఓ పవిత్ర యజ్ఞమని, తల్లి, తండ్రి తర్వాత గురువులది ప్రత్యేక స్థానమని వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో పాలుగుళ్ళ వెంకట నర్సా రెడ్డి ఉద్యోగ విరమణ సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మట్లాడారు. 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎంతోమంది భావి భారత పౌరులను తీర్చిదిద్ది నేడు ఉద్యోగ విరమణ చేసిన నర్సా రెడ్డిని సత్కరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన చదువులు చెప్పి వారి ఉన్నతికి తోడ్పాటునందించే ఉపాధ్యా య వృత్తి ఎంతో ఘనమైనదన్నారు. ఉపాధ్యాయునిగా తన వంతు బాధ్యతలను నిర్వహించి ఎంతో మంది విద్యార్థులను దేశానికి అందించి, వారి ఆధార అభిమానాలు పొందిన నర్సా రెడ్డి శేష జీవితం ఆనం దమయం కావాలని విజయ భాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం నర్సా రెడ్డిని విజయభాస్కర్ రెడ్డితో పాటు పలువురు సహచరులు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా యులు ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గౌతం అన్న ఆశయసాధనకు కృషి చేస్తాం - వైసిపి నాయకులు

ఆత్మకూరు, నవంబరు 2, ప్రభాతవార్త : ఆత్మకూరు నియోజ కవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సంకల్పించి ఆదిశగా కృషి చేస్తూ ఆకస్మికంగా మృతిచెందిన దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆశయసాధనకఉ ఆయన సోదరుడు, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తోడుగా నిలిచి కృషి చేస్తామని వైసిపి నాయకులు పేర్కొ న్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎంజి ఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని గౌతంరెడ్డి విగ్రహాన్ని పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం గౌతంరెడ్డి విగ్రహానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివంగత మంత్రి గౌతంరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేశారని, హైలెవల్ కెనాల్ 2వ విడత పనులు ప్రారంభించారని, ఆత్మకూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మార్చేలా అనేక ప్రణాళికలు సిద్ధం చేసి ప్రారంభించేలోపు ఆయన మృతిచెందాడన్నారు. అనంతరం ఆయన సోదరుడు విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికై గౌతమన్న ఆశయసాధనకోసం నిరంతరం కృషిచేశారన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, లీగల్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నందా ఓబులేశ, సోషల్ మీడియా అధ్యక్షులు బాలఅంకయ్య, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, షేక్ పర్వీన్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు ఆంద్రా సుబ్బారెడ్డి, ఇంటిలెక్చువల్ వింగ్ అధ్యక్షుడు ఇందూరు సురేంద్రరెడ్డి, పట్టణ పార్టీ మహిళా అధ్యక్ష రాలు కల్పన, ఆర్‌టిఐ విభాగ అధ్యక్షులు కేతా రవి, బూత్‌కమిటీ విభాఅధ్యక్షుడు బత్తిన నారాయణరెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడు పాలేటి వెంగళరెడ్డి,యువత అధ్యక్షుడు నాగా సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొప్పోలు వెంకటేశ్వర్లు, తోడేటి అశోక్, ఉపాధ్యాక్షులు వేము బాలచెన్నయ్య, తోడేటి మణి, నందవరం ప్రతాప్, సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, రాజారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీరామొహిద్దీన్, రహీం, పట్టణ ప్రధాన కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, మస్తాన్‌వలి, జమ్ము, బిసి సెల్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, డాక్టర్ వింగ్ అధ్యక్షుడు డాక్టర్ కుమార్, రైతు విభాగ అధ్యక్షుడు చల్లా వేణు, గ్రీవెన్స్ విభాగ అధ్యక్షుడు వొలిపి వెంకటేశ్వర్లు, వాలంటీర్ల విభాగ అధ్యక్షురాలు హేమ, ఎస్టీ సెల్ అధ్యక్షులు కుందేళ్ళ వినోద్, పట్టణ కార్యవర్గ సభ్యులు మల్లిఖార్జున, వాణిజ్యవిభాగ అధ్యక్షుడు కె.పద్మారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్లు షేక్ అన్సర్, రఫి, హరికృష్ణారెడ్డి , విద్యార్థి విభాగం అధ్యక్షుడు సమద్, ఉపాధ్యక్షుడు రఫి, సుబ్బారెడ్డి, హరికిషోర్, యానాదిరెడ్డి, వెంకటేశ్వర్లు, గడ్డం దిలీప్, నరేంద్ర, రఫి, మహేష్, అనిల్ , యస్దాని, నోయల్ శ్రీకాంత్, వెంకటేష్, కొండయ్య, చైతన్య, మధు తదితరులు పాల్గొన్నారు.



రంగుల పాట్లంలో అనార్యోగం పట్టించుకోని సంబంధిత శాఖలు

కోవూరు, నవంబర్ 2, ప్రభాతవార్త : చిన్నారులు మారం చేస్తే వారిని బుజ్జగించేందుకు పక్కనే ఉన్న దుకాణంలో ఏదో ఒక తినుబండారం ఇప్పించాలని పెద్దలు అనుకొంటారు. పిల్లలుమాత్రం రంగులతో మెరిసే ప్యాకింగ్ వైపు మొగ్గు చూస్తూ ఉంటారు.ఆ రంగుల ప్యాకెట్లు పిల్లలకు అనారోగ్యం పాలు చేస్తున్నాయి. ప్రధానంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల వద్ద ఎటు చూసిన ఈ రంగుల ప్యాకెట్లు వేలాడదీసే దుకాణాల్లో కన్పిస్తున్నాయి. ఇటీవల కాలంలో పలు సంస్థలు సైతం పిల్లలను ఆకట్టుకొనే విధంగా ఈ రంగుల ప్యాకెటను తయారుచేస్తున్నారు. సాధారణంగా విద్యార్థులు ఇంటి నుంచి పాఠశాలకు వెళ్ళే సమయంలో ఉదయాన్నే తినేందుకు పెద్దగా ఇష్టపడరు. దీంతో పాఠశాలలకు వెళ్ళినఅ క్కడ ఉన్న దుకాణాల్లో ఏదైనా కొని తినేందుకు ఇష్టపడుతుంటారు.ఈ క్రమంలో వారికి చిప్స్ వేపుడు చేసిన పదార్థాలు రంగు ప్యాకెట్లలో పెట్టి విద్యార్థులను ఆకట్టుకొనే విధంగా షాపులు తయారవుతున్నాయి. ప్రధానంగా పాఠశాలలకు విద్యార్థులు అధిక శాతం ఇలాంటి రంగురంగుల ప్యాకెట్లతో లభ్యమయ్యే పదార్థాల్ని తీసుకొంటున్నారు. ఇటీవల కాలంలోఅనేక మంది విద్యార్థులు రంగు లప్యాకెట్లు తిని అక్కడక్కడ ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ద తీసుకొంటున్న పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులను ఆకట్టుకొనే విధంగా ఉండటంతో వీటిపై వారు మక్కువ చూపుతున్నారు. పలు ప్రాంతాల్లో జన విజ్ఞానవేదిక ఈపొట్లాలల్లో ఉన్న వస్తువుల్ని చించి బయట పెట్టి వాటిని అగ్గిపుల్లతో వెలిగించిన అవి పూర్తిగా మండే స్వభావం కలిగివున్నాయని వారు ప్రజలకు అవగాహా కల్పించారు.

పోటీతత్వం : ఇలా కాలంలో ఈ రంగుల ప్యాకెట్లు విక్రయించే సంస్థలు మధ్య పోటీతత్వం ఏర్పడింది. ప్యాకెట్లలో లోపలి భాగంగా గిఫ్ట్‌లు ఉన్నాయంటూ చిన్న చిన్న ప్లాస్టిక్ బొమ్మలు, కార్టూన్‌లు పెట్టి అందించడమే కాకుండా ప్యాకెట్ లోపల ఉచితంగా బొమ్మలు ఉన్నాయని ప్రచారం కూడా చేపడుతున్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులు రంగుల ప్యాకెట్లపైనమక్కువ చూపుతున్నారు. చిన్నారుల ఆరోగ్యాన్ని ఇబ్బందులు పాలు చేసే ఇటువంటి నాణ్యత లేని తినుబండారాల విషయంలో సంబంధిత శాఖ ఏ ప్రాంతంలో దాడులు చేసిన దాఖలు లేవు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి విద్యార్థుల ఆరోగ్యాన్ని హరించే విధంగా పుట్టగొడుగుల వస్తున్న ఇలాంటి రంగు ప్యాకెట్లపై దృష్టిసారించి వాటిపై ఆకస్మికంగా దాడులుచేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వాటివలన అనేక ఇబ్బందులు : డాక్టర్ వంశీకృష్ణ , చిన్నపిల్లల వైద్య నిపుణులు

రంగు ప్యాకెట్లల్లో వస్తున్న రింగులు, చిప్స్ వంటివి తినడం వలన చిన్నారులకు అనారోగ్యంపాలు కావడానికి అధిక అవకాశాలు ఉన్నాయని చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. జంక్ ఫుడ్ లాంటివి తరచూ విద్యార్థులు తినడం వలన కడుపునొప్పి మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయన్నారు. అంతే కాకుండా ఎదిగే పిల్లల్లో ఆకలి కూడా మందగిసుత ందన్నారు. వీలైంత వరకు మార్కెట్‌లో లభించే రంగు ప్యాకెట్లను తీసివ్వకపోవడం మంచిదని ఆయన సూచించారు.

బిసి హాస్టల్స్‌లో యోగా,ధ్యానంపై శిక్షణ

బుచ్చి నవంబర్ 2 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం బిసి బాలుర, బాలికల వసతి గృహంలో విద్యార్థులకు యోగ,ధ్యానంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత రెండు వారాలా నుండి ప్రతి ఆదివారం బాల బాలికలకు శిక్షణ ఇస్తున్నారు.ఈ సందర్భంగా యోగ శిక్షలు మాట్లాడుతు విద్యార్థి దశ నుండే యోగా,ధ్యానం చేయడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా వారిలో ఏకగ్రత పెరిగి ఉత్తమఫలితాలు సాధిస్తారని,భవిష్యత్తులో ఉన్నతస్థాయి కి ఎదురుగుతారని వారు తెలిపారు. జిల్లా బిసి వెల్‌పేర్ అధికారిణి వెంకటలక్ష్మీ సూచనల మేరకు, ఎబిసిడబ్ల్యూ క్రిష్ణయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంక్షేమాధికారులు బిసి బాలుర హాస్టల్ వార్డన్ రమణయ్య తెలిపారు. బాలుర ,బాలికల హస్టల్స్‌లో ప్రతి ఆదివారం విద్యార్థులకు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో యోగాపైన,ధాన్యంపైన శిక్షణ పొందిన విద్యార్థులు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కున్నారు.

తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

కావలి, నవంబర్ 2 ,ప్రభాతవార్త : కావలి పట్టణ ప్రముఖ న్యాయవాది పి.వి.శివప్రసాద్ రెడ్డి,పద్మజ దంపతుల కుమార్తె పి.సమీరా రెడ్డి వారి అన్న పి.వి గోవిందరాజుల రెడ్డిల జ్ఞాపకార్థంగా సంయుక్త సేవా సంస్థ పి4 ద్వారా దత్తత తీసుకున్న శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలోని తుఫాన్ బాధితులకు ఆదివారం నిత్యావసర వస్తువులు, బియ్యం,వాటర్ కాన్లు అందజేయడం జరిగింది. పి.వి గౌతం రెడ్డి సహకారంతో సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉంటూ చదువుకుంటున్న నిత్య కు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కళాశాల ఫీజు 12,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ సభ్యులు మాట్లాడారు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షపునీరు ఇల్లలోకి చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్న శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలోని పేద కుటుంబాలకు కావలి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పి.వి శివప్రసాద్ రెడ్డి కుటుంబం అండగా నిలవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గతంలో కూడా శివప్రసాద్ రెడ్డి కుటుంబం పేద మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్లు అందజేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శివప్రసాద్ రెడ్డి, పద్మజ వారి కుమారులు గౌతమ్ రెడ్డి,భార్గవ రెడ్డి, పి4యూనిట్ సభ్యులు రవితేజ, సంస్థ సభ్యులు ప్రసాదరావు,సాయి తేజ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా విశ్వబ్రాహ్మణ వనభోజన మహోత్సవ కార్యక్రమం

కావలి, నవంబర్ 2, ప్రభాతవార్త: కావలి పట్టణ మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం యువజన కమిటీ ఆధ్వర్యంలో కార్తీకమాస వన భోజన మహోత్సవ కార్యక్రమం ఆదివారం కావలి పెద్ద చెరువు వద్ద ఏటూరి రామిరెడ్డి తోట లోని శివాలయం వద్ద పూజా కార్యక్రమాలు అనంతరం కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. చిన్నారులను దుశాలవాళ్ళతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. అనంతరం పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పుత్తూరు సుధ ఆచారి మాట్లాడారు కార్తీక మాస వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించమటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. స్వామివారికి అభిషేక కార్యక్రమానికి వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులకు ధన్యవాదాలు తెలియజేశారు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పడుగు పాటి సుబ్బనాచారి, జిల్లా గౌరవ అధ్యక్షులు పుత్తూరు జగ్గయ్య ఆచారి, ఉపాధ్యక్షులు మునగంటి బ్రహ్మానంద ఆచారి, ప్రధాన కార్యదర్శి తళ్ళం నరేంద్రా చారి,కోశాధికారి అన్నవరపు శ్రీనివాసచారి, క్రమశిక్షణ చైర్మన్ మహంకాళి శివకుమార్ ఆచారి,వర్కింగ్ ప్రెసిడెంట్ కలిప్నాక వేణు ఆచారి, జిల్లా గౌరవ ఉపాధ్యక్షులు సానాల కోటిలింగాచారి మరియు కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లుగా మూలన పడి ఉన్న పరికరాలు

కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త : గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత